# గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానాలు



**మల్లాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజా మంటలు):** మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు. పాత దాంరాజ్ పల్లి గ్రామం ఎస్సీ కాలనీ లో వైఎంఎస్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరైన కల్వకుంట్ల సుజిత్ రావు.

# వైభవంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్నదానం





**కోరుట్ల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం జోగిన్ పల్లి గ్రామంలో ఆదర్శ యూత్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమానికి యూత్ సభ్యుల పిలుపు మేరకు విచ్చేసిన విలేజ్ స్పెషల్ ఆఫీసర్ నాగమణి, అనంతరం ఆదర్శ యూత్ సభ్యులు శాలువాతో సత్కరించారు. అదేవిదంగా పూజ కార్యక్రమంలో పాల్గొని గణేష్ విగ్రహం వద్ద కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని నాగమణి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, జనార్ధన్, కోరుట్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, రసూల్, ఆదర్శ యూత్ సభ్యులు, మహిళలు అలాగే భక్తులు, పాల్గొన్నారు.

# మొగిలిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో ఓబులాపూరం వాసి మృతి



**మల్లాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం మొగిలిపేట లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మొగిలిపేట గ్రామం నుంచి తోటలోకి వెళ్లే క్రమంలో మల్లాపూర్ బైపాస్ రోడ్డు నుంచి ఓబులాపూర్ సైడ్ వెళ్లే క్రమంలో ఖానాపూర్ నుంచి ఎదురుగా వచ్చిన లారీ, మెట్పల్లి వెళుతుండగా, అదే గ్రామానికి చెందిన రాణవేని చిన్న లింబన్న బండిని వెనుక నుండి ఢీకొంది. బండిని లారీ ఢీకొనడంతో రానవేని చిన్న లింబన్న అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. బండి వెనుక ఉన్న మహిళకు తీవ్ర గాయాలు అవడంతో అంబులెన్స్ లో ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.

# బోర్ మోటార్ ఏర్పాటుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం వంజరి పల్లి గ్రామ ఎల్లయ్య పల్లి లో యాదవ సంఘం ఆవరణ లో బోర్ మోటార్ ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అంతకుముందు వంజరి పల్లి గ్రామ యాదవ సంఘం నాయకులు పంతులు రాజయ్య భార్య లస్మవ్వ అనారోగ్యంతో భాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. మాజీ సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కుడుకల లక్ష్మణ్, పాపునుక రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్, నాయకులు కొమురయ్య, మల్లయ్య, తిరుపతి, రాజం, మల్లేష్, గంగారాం, రాములు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల ముందున్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి

## లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** ప్రభుత్వం పేదలకు ఇచ్చిన నివేశన స్థలాల్లో పేదలు ఇండ్లు నిర్మించుకుంటే, ఇండ్ల ముందు మున్సిపాలిటీ సిబ్బంది చెత్త డంపింగ్ చేస్తున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జమ్మికుంట తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించి, అనంతరం తాసిల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. తాసిల్దార్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని, అర్హులైన వారికి తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ....2006-07 సంవత్సరంలో నాటి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 275, 278 లో సుమారు 370 మంది పేదలకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేశారన్నారు. పట్టాలు పంపిణీ చేసి కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. 2009 సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మెటీరియల్ మరియు డబ్బులు రావడంతో చాలామంది ఇండ్లు నిర్మించుకున్నారని అన్నారు. స్థలాలు కేటాయించారే తప్ప కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో కొన్ని సంవత్సరాలు పాటు అనేక వ్యాయ ప్రయాసాల కోర్చి నివాసం ఉన్నారని, కొంతమంది ఆకతాయిలు బెదిరింపులకు పాల్గొనడంతో ఇల్లు విడిచి పట్టణంలో అద్దె ఇండ్లలో ఉంటున్నారని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రహదారుల నిర్మాణం లేకపోవడంతో లబ్ధిదారులు సంవత్సరాలపాటు తమ ఇబ్బందులను అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించలేదని అన్నారు. అదే పేదలకు ఇచ్చిన స్థలంలో మున్సిపాలిటీకి 2001 సంవత్సరంలో డిఆర్ సిసి, ఎఫ్ఎస్ టిపి కి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ఎమ్మార్వో పేదలకు కేటాయించిన స్థలాన్ని ఇతర అవసరాలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. పట్టాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులే ఇలా చేయడం దుర్మార్గమన్నారు. 370 మంది లబ్ధిదారులకు 80 గజాల చొప్పున నాటి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించి నివేశస్థలాలు కేటాయించిందని, వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సంవత్సరాల తరబడి లబ్ధిదారులు తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మార్వో మొదలుకొని, కలెక్టర్, మంత్రుల చుట్టూ పలుమార్లు తిరిగి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోగా కేటాయించిన స్థలంలో చెత్త డంపింగ్ చేయడం సరికాదన్నారు. వెంటనే చెత్త డంపింగ్ ని ఎత్తివేసి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు మంజూరు చేసి కేటాయించిన స్థలంలోనే ఇండ్లు కట్టించి ఇవ్వాలని, నివాస యోగ్యంగా ఉండేందుకు త్రాగునీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, రహదారులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పొమ్మనలేక పొగబెట్టినట్లు మున్సిపాలిటీ సిబ్బంది తాము కట్టుకున్న ఇళ్ల ముందు చెత్త కుప్పలు పోయడంతో దుర్గంధం వస్తుందని, రోగాల బారిన పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వానికైనా పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉంటుందని, నోటికి వచ్చిన ముద్దను తిరిగి లాక్కోనే ప్రయత్నాలు మానుకోవాలని, 370 మందిలో అందరూ కూడా కూలి చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న వారేనని, అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నిరుపేదలే లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, చెత్త డంపును ఎత్తివేయాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల బాధితుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం బాధితులకు వెన్నంటే ఉంటుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, చెలుపూరి రాములు లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, పిక్కల కమల, దామెర సంతోష్, సత్తి సమ్మయ్య, గొర్రె స్వరూప, మాదాసు రవీందర్, సరిత, రాజ్యలక్ష్మి, పద్మ కొడారి రాజుతో పాటు 100మందికి పైగా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్మికులపై శ్రమ దోపిడీని అరికట్టాలి కార్మిక శాఖల అధికారులకు ఫిర్యాదు

## బీడి సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి సుతారి రాములు

**కోరుట్ల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** బీడీ యజమాన్యులు కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలని ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులకు బీడి కార్మిక సంఘం ఫిర్యాదు చేశారు. దేశాయి బీడీ బ్రదర్స్ లిమిటెడ్ బీడీ ఫ్యాక్టరీ కోరుట్ల రేంజ్ పరిధిలో కోరుట్ల రాయికల్ మన్నెగూడెం తాండ్రియాల మెడిపల్లి సెంటర్లు ముఖ్య కేంద్రాలు ఉన్నాయని, వివిధ గ్రామాలలో 300 బ్రాంచ్లలో 12 వేల మంది నిరక్షరాస్యులు అయిన మహిళా బీడీ కార్మికులు వీటిని చుట్టూతూ కుటుంబ పోషణ గడుపుతున్నారని పేర్కొన్నారు. వీరి సెంటర్ల పరిధిలోని గోడౌన్ల నుండి సరఫరా చేస్తున్న నాసి రకమైన దొడ్డు నలుపు గజ్జర పలుగు ముక్కుడు తదితర రకాలుగా పోలి ఉండటం వలన వేయి బీడీలకు సరిపడా తునికి ఆకు తూకం వేస్తే 500 బీడీలకు సరిపోవటం వల్ల మిగతా 500 తొలిక కొనుగోలు చేసి భర్తీ నింపడం మూలంగా అసలు కూలి డబ్బులు నష్టపోతున్నారని




ఆవేదనవ్యక్తం చేశారు ఆకు సప్లై చేసే గోడౌన్లపై తనిఖీలు చేసి నాసి రకంని తునికాకును సీల్ చేయాలన్నారు ప్రస్తుతం కంపెనీలో నిలువ ఉన్న తునికాకును కత్తిరించి కటింగ్ చేసి యావరేజ్ పెంచాలని దేశాయ్ బీడీ కంపెనీ నుండి తయారుచేసిన వివిధ రకాల చిక్స్ ప్యాకెట్లు స్వీట్లు డబ్బాలను బీడీ కార్మికులకు బలవంతంగా అంటగడుతూ కూలి డబ్బులు నుండి బీడీ మేనేజ్మెంట్ దండుకుంటుందని అన్నారు. ఈ తినుబండరాలను నిలిపివేసి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. బీడీ టేకెదారుల వద్ద వారి చెల్లించే 22 రూపాయలు కమిషన్ నుండి 9 రూపాయలు బీడీ యజమాన్యం కోత. ఈ విధానం వలన బీడీ కార్మికులపై పరోక్షంగా బీడీలు ఎక్కువ మొత్తం కోత విధించడంతో కార్మికుల నష్టపోతున్నారు. వెంటనే ఈ విధమైన వంటి శ్రమ దోపిడిని అరికట్టాలన్నారు. ఈ విషయంపై లేబర్ అధికారులు చట్టరీత చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల కార్మికుల చేత తీవ్రమైన ఆందోళనలు నిరసనలు ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఎండి మౌలానా, ముక్కురం, ఉస్మాన్, ఎన్నం రాధాలు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వస్తే

## చీర, గాజులు ఇవ్వడానికి మహిళలం సిద్ధంగా ఉన్నాం. మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు.

**జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హుజురాబాద్ లో దుమారం చెలరేగాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు చీర,గాజులు తొడుక్కోవాలని కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలాన్ని వాడగా అంతే ధీటుగా కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాలు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మహిళల్ని చులకనభావంతో చూస్తూ కించపరుస్తున్నాడని, భారతీయ సంస్కృతికి చీర,గాజులు ప్రతీక అని అలాంటి వాటిని చులకన భావంతో చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. భార్య, బిడ్డను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్ర గవర్నర్ ను కించపరిచి మహిళా కమిషన్ కు క్షమాపణ చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని, మహిళలను అవమానించిన కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే చీర, గాజులతో స్వాగతం చెప్పడానికి ఆడబిడ్డలం సిద్ధంగా ఉన్నామని, నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి కేసీఆర్




మోచేతి నీళ్లు తాగలేదా అని ప్రశ్నించారు. పాడు మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డి ఇకపై ఇంటి పేరును పాడి కాకుండా పాడు కౌశిక్ రెడ్డిగా మార్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి చీర, గాజులు వాయినంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, మండల అధ్యక్షురాలు లావణ్య, జమ్మికుంట మండల అధ్యక్షురాలు పూదరి రేణుక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల, పుల్ల రాధ, బుర్ర రేణుక, మల్లీశ్వరి, సునీత, స్వరూప, తిరుమల, కరీమ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# జనగామ గుండ్ల గడ్డ గణేష్ నవరాత్రుల మహోత్సవం



**జనగామ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి గత 33 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రులు జరుపు కుంటున్నారు. 28 వార్డులో ఆ వాడకట్టు ప్రజలు పెద్దలు ప్రముఖులు పిల్లలు కోరిన కోరికలు తీర్చేవాడు కిష్ట బావి దగ్గర స్వచ్ఛమైన దేవుడు అని ఆ వార్డు ప్రముఖులు చెప్తున్నారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నప్రసాదం కార్యక్రమం చేశారు. అన్నదాతలు హైదరాబాద్ వాసులైన పోకల నరసింహులు వారి కుమారుడు పోకల వినేయ్ కమిటీ సభ్యులు పటూరి శ్రీనివాస్, గుజనేని త్రియంబకేష్, చెర్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోగికర్ శివాజీ, శేషు శ్రీకాంత్, మిట్టు, బొల్లం కార్తీక్, నార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో 'ఎవరు మారాలి' షార్ట్ ఫిలిం చిత్రీకరణ

**జనగామ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) ఆధ్వర్యంలో ఎవరు మారాలి షార్ట్ ఫిలిం జనగామ పరిసర ప్రాంతాలలో గురువారం చిత్రీకరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటరు నిర్ణయం పై ప్రధానంగా ఈ లఘుచిత్రంలో పలు అంశాలు చర్చించి ప్రజలను చైతన్యం, అవగాహన కలిగిస్తారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చక్కని సందేశాన్ని చిత్రీకరించారు. ఈ లఘుచిత్రం కథ,స్క్రీన్ ప్లే,దర్శకత్వం అయిలా సోమ నర్సింహచారి, డిఒపి, ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, సమన్వయ కర్త జి. కృష్ణ, నటీనటులు అయిలా సోమబ్రహ్మాచారి, అయిలా సోమనర్సింహాచారి, లగిశెట్టి ప్రభాకర్, జి. కృష్ణ, దిగోజు నర్సింహచారి, దిగోజు సాంబయ్య చారి, బత్తోజు సిద్దిరాములు, గంగభవాని, బుదారపు లావణ్య, గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, మల్యాల జనార్ధన చారి, చిలుమోజు దక్షిణామూర్తి, సాయికిరణ్, శివనాద్ గౌడ్, సాయికుమార్, బన్నీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు జి. కృష్ణ మాట్లాడుతూ.... సిసిసి జనగామ యూట్యూబ్ ఛానెల్ లో గతంలో నిర్మించిన ముదురుమొగుడు ముద్దుల పెళ్ళాం, తనదాక వస్తే లఘుచిత్రాలు విశేషమైన ఆదరణ వస్తుందని, అదే తరహాలోనే ఎవరు మారాలి అనే సామాజిక ఇతివృత్తంతో



తీసిన ఈ లఘుచిత్రాన్ని అదరిస్తారనే విశ్వాసాన్ని వెల్లబుచ్చారు. శనివారం సాయంత్రం ఛానెల్ లో విడుదల చేస్తున్నామన్నారు. చిత్రాన్ని అందరు వీక్షించాలని, లైక్, సబ్స్క్రైబ్, కామెంట్ చేయాలని కృష్ణ తెలిపారు.

# బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

## పార్టీ శ్రేణులకు ఎంపీలు ఈటల, అరుణ ల పిలుపు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 ( ప్రజామంటలు):** బీజేపీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ పిలుపునిచ్చారు. బాచుపల్లి కమిటీ హాల్ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ.... నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు బీజేపీ లో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ప్రతి ఇంటికి వెళ్ళి, బీజేపీ సభ్యత్వాలను రికార్డు స్థాయిలో నమోదు చేయించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, నిజాం పేట్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్లు, బీజేపీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్, నాయకులు కే. మాధవి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయండి.

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా ఎన్.సి.ఆర్.పి. పోర్టల్ https://cybercrime.gov.in లో పిర్యాదు చేయండి. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులమని అగంతుకుల ఏదో ఒక నెంబర్ నుంచి ఫోన్ చేయడం, మీరు లేక మీ కుటుంబ సభ్యులు ఏదో కేసులో ఇరుక్కున్నారని బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం, లేక సైబర్ నేరాలకు పాల్పడేందుకు వ్యక్తిగత వివరాలు అడగడం, లేదంటే నెంబర్ బ్లాక్ అవుతుందని దబాయించడం వంటి కేసులు పెరిగిపోయాయిని ఈలాంటి ఫోన్ కాల్స్ కు, గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాటలు, ఫోన్ లకు వచ్చే మెసేజ్ లకు, లింక్ లకు స్పందించవద్దని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకోరకంగా మోసాలకు పాల్పడుతున్నారని, ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించవద్దన్నారు. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.**

**టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయండి.**

మీకు లాటరి, లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి. వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయడం లేదా ఎన్.సి.ఆర్.పి. పోర్టల్ https://cybercrime.gov.in లో ఫిర్యాదు చెయ్యండి. చైన్ మార్కెటింగ్ (గొలుసుకట్టు) మోసాలు, ఏదైనా కంపెనీ పేరుతో ముందుగా మీరు కొంత డబ్బు కట్టి జాయిన్ అవ్వండి. ఆ తరువాత అందులో మరో ముగ్గురిని జాయిన్ చేయిస్తే మీకు లైఫ్ లాంగ్ ఆదాయం ఉంటుంది అని చెప్పి మోసం చేస్తారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి, మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు. వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి. తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి. "ఇంస్టాగ్రామ్" లో మీకు తెలిసిన వ్యక్తి ఫోటో వుండి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతున్నాడా? మరి ఆ మెసేజి మీకు తెలిసిన వ్యక్తే పంపాడా? తెలుసుకోండి, మోసపోకండి. సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు. మీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు.



మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్లో నిలిపిన వినాయకుని నిమజ్జనం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన ఇందిరానగర్ కాలని దళితులు

### రాష్ట్రం లోనే మొదటి ఎస్సీ గ్రామ పంచాయతీగా ఇందిరా నగర్ కాలనీ

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**బీర్పూర్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఇందిరా నగర్ ప్రజలు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.డి.సి.సి. జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ ఎంపీటీసీ లు నారపాక రమ రమేష్, సుషీన్, సతీష్, నారాయణ, రవి, సుధాకర్, రాజన్న, బోగ సత్తన్న, నర్సయ్య, పుడూరి రాజుకుమర్, రాజేందర్, గంగన్న, దేవయ్య, సతీష్, నరేష్, రాజేశం, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచింది కౌశిక్ రెడ్డి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి



**జమ్మికుంట సెప్టెంబర్ 12 ( ప్రజామంటలు):** హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ హుజురాబాద్ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర చేష్టలు చూసి రాష్ట్ర ప్రజలు హుజురాబాద్ జనాలు ఎందుకు ఓటేశారు అని అసహ్యించుకునే, నవ్వుకునే పరిస్థితి ఎదురయింది అని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తన భార్య బిడ్డలతో ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి ఓటు వేయకపోతే చనిపోతా అని బెదిరించి గెలిచిన కౌశిక్ రెడ్డి మిగతా ఎమ్మెల్యేలపై మాట్లాడడం సిగ్గుమాలిన చర్య కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త భార్యను బిడ్డను అడ్డం పెట్టుకొని నువ్వు గాజులు చీరలు అంటే చూస్తూ ఊరుకోం. అవి వేసుకుని తిరిగిన నువ్వు నీ నిజ బుద్ధిని నిరూపించుకున్నావు . గతంలో కాంగ్రెస్ పార్టీని మోసం చేసి పార్టీ మారిన నువ్వు పార్టీ పిరాయింపుల గురించి మాట్లాడం సిగ్గుమాలిన చర్య తస్మాత్ జాగ్రత్త కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం లో త్వరలోనే కాంగ్రెస్ కార్యకర్తలు నీకు తగిన గుణపాఠం చెబుతారు అని హెచ్చరించారు.

## గుంతల మయంగా మారిన దేవన్నపేట రోడ్డు

### ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్లు



**హసన్ పర్తి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** దుర్గమ్మ టెంపుల్ నుండి దేవన్నపేట ఊర్లోకి వెళ్లడానికి భయపడుతున్న ఆదర్శ ఆటో యూనియన్ డ్రైవర్లు ఈ సందర్భంగా ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు కస్తూరి రవి మాట్లాడుతూ.... గత ప్రభుత్వ ఆయాంలో సిసి రోడ్డు సాంక్షన్ అయ్యింది అన్నారు కానీ ఇప్పటివరకు గత పాలకులు పట్టించుకోలేదు కానీ ఇప్పుడు ఉన్న ప్రజా ప్రభుత్వం అతి త్వరగా రోడ్డు నిర్మాణం చేయాలని ఇప్పటికే మహాలక్ష్మి పథకం, బస్ ఫ్రీ తో ఇబ్బంది పడుతున్న మేము ఈ గుంతల రోడ్లతో ఆటో బేరింగ్లు పగిలిపోవడం రిపేరు చేయించడానికి చాలా ఇబ్బంది పడుతున్నాము. అదేవిధంగా డ్రైవర్లకు బ్యాక్ పెయిన్ రావడం హాస్పటల్ వెళ్లడానికి డబ్బు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము కావున గత పాలకుల నిర్లక్ష్యంతో ఆగిన రోడ్డును ప్రజా ప్రభుత్వం అతి త్వరగా పనులు ప్రారంభించాలని వారు కోరుతూ ఇల్లు లేని నిరుపేద ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ఆదర్శ ఆటో యూనియన్ నాయకులు కోరుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**కోరుట్ల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు) :** కోరుట్ల మండలంలోని నాగులపేట, గుమ్లాపూర్, మోహన్ రావుపేట,చిన్నమెట్ పల్లి, పైడిమడుగు,అయిలా పూర్ గ్రామాల్లో (9,01,044) తొమ్మిది లక్షల ఒకవేయ్యి నలపై నాలుగు రూపాయల విలువగల తొమ్మిది కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో వారితోపాటు కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ మాజీ జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్రావు, మాజీ ఎంపీపీ తోట నారాయణ, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిడుగు సందయ్య,ఇప్ప రాజేందర్,గడికొప్పుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

### టీ పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య



**జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీ ఎన్జీవోల సంఘ భవన్ లో టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతూ....పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ సంఘంగా కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల, పెన్షనర్ల స్నేహపూర్వక ప్రభుత్వమని చెప్పుకొని ఉద్యోగుల, పెన్షనర్ల సంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని, కేవలం పెన్షన్ పైనే జీవిస్తున్న పెన్షనర్లకు సైతం ప్రతి నెలా పెన్షన్ సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడ్డామన్నారు. కొత్త ప్రభుత్వం ఒకటో తేదేనే పెన్షన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఐదు పెండింగ్ డి.ఏ. లు, పీ.ఆర్.సీ. ఫిట్మెంట్ 51 శాతం ఇవ్వాలని,కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరంలకు కుదించాలని,అన్ని కార్పోరేట్ అసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని, మార్కెటింగ్, దేవాదాయ, గ్రంధాలయ ,అటామనస్ బాడీ పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్. సౌకర్యాలు కల్పించాలని,పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్టరేట్ తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం,పాత పెన్షన్ పునరుద్ధరణకు, పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఈ మేరకు పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అధ్యక్షతన జిల్లా,మండల కమిటీలు తీర్మానాల ను ఏకగ్రీవముగా ఆమోదించారు. సమావేశంలో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ములు ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, దేవేందర్ రావు, నారాయణ, ఉప్పుగల్ల మురళీధర్, కరుణ, విజయ లక్ష్మి మండల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# హామీలను కప్పిపుచ్చేందుకే హైడ్రా పేర డ్రామా

### కేంద్ర మంత్రి బండి సంజయ్



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అటకెక్కించేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పేర కొత్త డ్రామాలు ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా గురువారం సనత్ నగర్ నియోజకవర్గం లో రామ్ గోపాల్ పేట డివిజన్ మహంకాళి ఆలయం వద్ద నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో కేంద్ర మంత్రి పర్యటించి, స్థానికులకు బీజేపీ సభ్యత్వాలను అందచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...రాహుల్ గాంధీ విదేశాల్లో తిరుగుతూ భారత దేశం పరువు తీసే విదంగా మాట్లాడుతున్నారని, దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ తన అభిప్రాయం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, రాష్ట్ర బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ లు చీర సుచిత్ర, కొంతం దీపిక, రవిచారి, సికింద్రాబాద్ పార్టీ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది రవీందర్ పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన సదస్సు



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజా మంటలు): పట్టణంలోని పురాణిపేట యందు తేదీ. 12-9-2024 రోజున రజకులు కు మరియు ఇతర చేతివృత్తుల వారికి అవగాహన సదస్సు నిర్వహించడం అయినది. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ నుండి అడిషినల్ డైరెక్టర్ ఎంఎస్ఎంఈ, శ్రీ. ధశరథ్ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి మరియు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎల్. సాయిబాబా, మరియు రజక సంఘం నాయకులు పెద్దింటి రాజు, శ్రీనివాసు, దేవరాజు పాల్గొన్నారు.

## జగిత్యాల మాతా శిశు కేంద్రం ఆసుపత్రిని

### ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం జగిత్యాల లోని మాత శిశు కేంద్రాన్ని ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.లు చూస్తున్నారు అని డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జె కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓపి సేవలను నిరంతరం గా అందుబాటులో ఉంచాలని సూచించారు. డాక్టర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి అని ఆదేశాలు ఇచ్చారు.ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందిస్తున్నారా, వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషేంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించాలని ఇంచార్జ్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత



మల్లాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): మల్లాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రాత్రి సమయములో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మల్లాపూర్ దుర్గమ్మ టెంపుల్ దగ్గర గల శనిగారపు రాజేందర్ షెడ్ లో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ వుంచినారని నమ్మదగిన సమాచారం మేరకు సీఐ మెట్పల్లి నిరంజన్ రెడ్డి, ఎస్సై మల్లాపూర్ కిరణ్ కుమార్ వారి సిబ్బంది తో కలిసి దాడి చేయగా అక్కడ అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం 20 బస్తాలు సుమారు 10 క్వింటాళ్ళు స్వాధీన పరచుకొని ఆకుల శ్రీకాంత్, పస్తం రాజేష్ లను అదుపులోకి తీసుకొని విచారించగా ఖనాపూర్ కి చెందిన ప్రభాకర్ అనే వ్యక్తి కి అమ్ముతున్నాం అని తెలుపగా వారి ముగ్గురు పై కేసు నమోదు చేయనైనది. కావున ఎవరు కూడా పిడిఎస్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించినట్లయితే వారి మీద కటినమైన చర్యలు తుసుకోబడునని సీఐ మెట్పల్లి, ఎస్సై తెలిపినారు.

## చిల్లర చేష్టలతో హుజురాబాద్ పరువుతీస్తున్న కౌశిక్ రెడ్డి
## ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు




జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన 9 నెలల కాలంలోనే అనేక రకాల చిల్లర చేష్టలతో ఈ ప్రాంత పరువు, ప్రతిష్టను మంట కలుపుతున్నాడని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు త్రివంగా మండిపడ్డారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గానికి 20 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించిన ఈటల రాజేందర్ గారు హుజురాబాద్ నియోజకవర్గం పేరు, ప్రతిష్టలను దేశ స్థాయిలో గొప్పగా నిలిపాడని, సంపత్ రావు గుర్తుచేసాడు. ఆలాంటి ఈ ప్రాంతానికి మచ్చ తెచ్చే విధంగా కౌశిక్ రెడ్డి వ్యవహరించడం బాధాకరం అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నేటి వరకు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనుల గురించి ఆలోచించకపోవడం బాధాకరమని అన్నారు . ప్రజా సమస్యలు పక్కనపెట్టి చిల్లర రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నాడని సంపత్ రావు దుయ్యబట్టారు. గతంలో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ప్రజల మనిషి అయినా ఈటెల రాజేందర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడని సంపత్ రావు ఘాటుగా ఆరోపించారు. ఇప్పుడు కూడా కేసీఆర్ కౌశిక్ రెడ్డిని పావులాగా వాడుకొని రాజకీయాలు చేస్తున్నాడని, కానీ ఆ విషయాన్ని కౌశిక్ రెడ్డి గుర్తించకపోవడం దురదృష్టకరమని సంపత్ రావు అన్నారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తన ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని హుజురాబాద్ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని సంపత్ రావు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు లాంటి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడకుండా కౌశిక్ రెడ్డి తో చిల్లర రాజకీయాలు చేపిస్తున్నారని అన్నారు. ఈరోజు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, అతని అనుచరులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించి ప్రజలకు ఆదర్శంగా వ్యవహరించవలసిన ఎమ్మెల్యేలు రౌడీలు, గుండాలుగా వ్యవరించడం దుర్మార్గమని సంపత్ రావు మండిపడ్డారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి అనేక రకాల అక్రమాలతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న కెసిఆర్, అనేక రకాల హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని సంపత్ రావు ఆక్రోశించారు . తెలంగాణ ప్రజల దృష్టి ని మరలించడానికే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని సంపత్ రావు ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల చిల్లర రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తప్పకుండా సమయం వచ్చినప్పుడు వారికి తగిన బుద్ధి చెప్పుతారని సంపత్ రావు ఒక ప్రకటన తెలిపారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన మెట్పల్లి డి.ఎస్.పి. ఉమామహేశ్వరరావు

### పోలీస్ స్టేషన్ అధికారుల, సిబ్బంది పనితీరు బేష్






ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): వార్షిక తనిఖీ లో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని, అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. నంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్ల ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి సి.ఐ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, లీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన



గొల్లపల్లి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలంలో దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, శ్రీమంతం, అలాగే అంగన్వాడి సూపర్వైజర్ జి.జానకి, మాట్లాడుతూ, గర్భిణీ, బాలింతలు, పిల్లలు, మంచి పోషక ఆహార, ఆకుకూరలు, కూరగాయలు క్యారెట్స్, బీట్రూట్, పోషక విలువలు గల, ఆహార పదార్థాలపై, రక్తహీనత, పై సూచనలు చెబుతూ డాక్టరు సలహాలు తీసుకుంటూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సైన్ల రజిత, ఆశా వర్కర్ లత పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి జంక్షన్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించండి

### అధికారులను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




ఎల్కతుర్తి సెప్టెంబర్ 12 ప్రజా మంటలు : ఎల్కతుర్తి మండల కేంద్రంలో వరంగల్, కరీంనగర్, సిద్దిపేట ప్రధాన రహదారిలో ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతోపాటు సుందరీకరణ చేపట్టడంపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కలెక్టర్ .పరిశీలించారు.ప్రతిపాదిత జంక్షన్ స్థలంతో పాటు బస్టాండ్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసే అందించాలని కుడా అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులను సన్మానించిన సీపీఐ నాయకులు




భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను మండలంలోని ముల్కనూరులో గురువారం సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో సమరయోధులు చేసిన పోరాటం మరువలేనిదని ప్రశంసించారు. సాయుధ పోరాటంలో హిందువులతో పాటు ముస్లింలు సైతం పోరాటం చేశారని కొనియాడారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై షేక్ బందగీ, చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమురయ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## లలిత సహస్రనామావళి పారాయణము




జనగామ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జనగామ స్వర్ణ కళామందిర్ వెనుక రోడ్ లో గల గణేష్ మండపంలో కోటి పారాయణం లో భాగంగా గణేష్ మండపం దగ్గర మహిళలందరూ లలితా సహస్ర నామావళి పారాయణం వైభవంగా పారాయణం చేశారు. విష్ణు సహస్రనామావళి పారాయణం లింగాష్టకం మరిన్ని పారాయణాలు మహిళలందరూ ఏక కంఠంతో పారాయణం చేశారు.ఈ పారాయణంలో పాల్గొన్న మహిళలు వనిత, ఉష, వసుంధర, అరుణ, పావని, లలిత, వాని, అనిత, రాజేశ్వరి, పావని, శ్రావ్య, దివ్య, సుజాత, పద్మ భాగ్యలక్ష్మి, పద్మ, రాణి, నీరజ, దివ్య, మంజుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జై గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తగు సహాయ సహకారాలు అందించారు.

## ఆటపాటల విద్యతో పిల్లలలో నైపుణ్య వికాసం
## జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆటపాటల విద్యతో పిల్లల్లో నైపుణ్యం వికసిస్తుందని జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి అన్నారు. పట్టణంలోని 37 వ వార్డు, కృష్ణ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసాన్ని పురస్కరించుకొని గురువారం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. పిల్లలతో కథ చెప్పించడం, అక్షరాలను, సంఖ్యలను గుర్తించడం, పాటలు పాడించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కవితా రాణి మాట్లాడుతూ మూడు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో కొత్త కరిక్యులం ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని తెలిపారు. పిల్లల్లో మానసిక శారీరక ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తో పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సౌజన్య, పవిత్ర, ఏఎన్ఎం పద్మ, ఆశ వర్కర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని సేవలో భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్



కోరుట్ల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): రుట్ల పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు. ప్రకాశం రోడ్డులోని ప్రకాశం యంగ్ స్టార్ యూత్ నిర్వహిస్తున్న విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తోపాటు బీజేపీ, బీజేవైఎం, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న మాజీమంత్రి మర్రి శశిధర్ రెడ్డి



సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): బన్సీలాల్ పేట డివిజన్ లోని పలు గణేశ్ మండపాలను రాష్ట్ర బీజేపీ నాయకులు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, యువమోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి లు గురువారం సందర్శించారు. పద్మారావునగర్, అభినవ్ నగర్, న్యూ భోలక్ పూర్, న్యూ బోయిగూడ, జయనగర్ కాలనీ, కీస్ బ్లాక్ సున్నం బట్టి, బీజేఆర్ నగర్, సీసీ నగర్ ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలసి గణనాథుడిని దర్శించుకొని పూజలు చేశారు. ఆయా మండపాల్లో నిర్వహించిన అన్నదాన ప్రసాదాల పంపిణీలో పాల్గొన్నారు.

## గోల్డెన్ యూత్, గణపతి నవరాత్రి ఉత్సవాలలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కేంద్రంలోని బై పాస్ రోడ్డు లోని గోల్డెన్ యూత్ వారి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బేస్తవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సుమారు వంద మంది ఈ రోజు పూజలో కూర్చున్నారు. భక్తులు అందరికీ బిక్ష, ల్పాహారం 2 పూటలా మరియు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహకులు మీడియా ప్రతినిది తవుటు రామచంద్రంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భాను ఆచార్య బృందం, నిర్వహకులు దీక్షా స్వాములతో బాటు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి చిత్రపటానికి ఫినాయిల్ తో శుద్ధి

## మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి



**జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** మహిళల జోలికొస్తే మహిళలను కించపరిచే విధంగా వాక్యాలు చేసిన ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అని హెచ్చరించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చేసిన స్వప్న కోటిలి దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ.... కౌశిక్ రెడ్డి ప్రెస్లో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి గాజులు చీరే చూయిస్తూ ఇవి కట్టుకొని మీ వాడలలో తిరగండి అని మాట్లాడడం జరిగింది. మహిళల పట్ల ఇలా కించపరుస్తూ మాట్లాడినందుకు అది నోరా మురికి కాల్వన అని కౌశిక్ రెడ్డి నాలిక తో కూడిన చిత్రపటాన్ని పెనాయిలతో కడగడం జరిగింది. కౌశిక్ రెడ్డి ఎప్పుడు సంచలనం ఉండాలని గతంలో తెలంగాణ గవర్నర్ తమిళసై పై బూతు వాక్యాలు మాట్లాడేయండి అప్పుడు కేంద్ర మహిళా కమిషనర్ తనకు నోటీసు ఇచ్చిండు వెంటనే ఢిల్లీకి వెళ్లి నాది తప్పైందని రాతపూర్వకంగా రాసిచ్చి నన్ను క్షమించండి అని చెప్పడం జరిగింది మొన్న అసెంబ్లీ సాక్షిగా పంచాయతీ శాఖ మంత్రి సీతక్కను కించపరిచే విధంగా మాట్లాడిండు అప్పుడు సీతక్క తగిన సమాధానం చెప్పి బుద్ధి చెప్పింది ఇప్పుడు పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు గాజులు చీరే పంపించి కట్టుకోండి తిరగండి అని మాట్లాడడం జరిగింది అంటే గాజులు చీరలు కట్టుకున్న మహిళలంటే అంత చులకన బలహీనమైన చేతగాని వారు అన్ని నీ అర్థం మహిళా అంటే ఏంటో నిన్ను కన్న తల్లిని అడుగు నిన్ను కట్టుకున్న నీ భార్యని అడుగు. నీకు ఓట్లేయరనే కదా నీ భార్యను నీ బిడ్డను వెంటపెట్టుకొని ఓట్లు అడిగావు చస్తాను శివయాత్రకి రండి నేను ఓడిపోతే అని నేను గెలిస్తే విజయోత్సవరాలికి రండి అని మహిళలను సింపతితో ఓట్లు దండుకున్నది నువ్వే కదా మహిళల జోలికొస్తే చెప్పులతో చీపులతో ఇప్పటికే మహిళా సంఘాలు మహిళా నాయకురాలు తిరుగుతున్నారు. నీకోసం జాగ్రత్తగా మాట్లాడు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పకపోతే నేను ఈ ప్రాంతం లో తిరుగనివ్వమని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి. జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, ఎలగందుల స్వరూప, శ్రీహరి, పిట్టల శ్వేత, రమేష్, శ్రీపతి, నరేష్, పొనగంటి సారంగం పొన్నగంటి రామ్మూర్తి, గుల్లి పుల్లమ్మ, మొగిలి దేశిని రాధా సదానందం, కుదాడి రాజయ్య, దిడ్డి రాము, రవికంటి రాజు కాంగ్రెస్ నాయకులు ఎప్పటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి తీసిన శ్రీనివాస్, అజయ్, రాజు, ఉడుత, వెంకటేష్, ఖలీల్, సునీల్, దేవరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ ఎండి సజ్జు పాల్గొన్నారు.

## గుండెపోటుతో అకాల మరణం చెందిన ఎల్కతుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రవీందర్

### హాజరైన హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు అయిన వేముల రవీందర్ సూరారం గ్రామ వాస్తవ్యులు మంచి మనసున్న వ్యక్తి ఎప్పటికీ ప్రజలతో మమేకమై ఎలాంటి సమస్యలు వచ్చినా నేనున్నాను అనే ధైర్యాన్నిస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ పద్మశాలీల ఉన్నతి గురించి అభివృద్ధి గురించి నిరంతరం పాటు పడేవాడు గురువారం రోజున వేకు జామున గుండెపోటుతో అకస్మాత్తుగా మరణం చెందడం వలన వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నాం ఈ వార్త తెలియగానే హనుమకొండ జిల్లా అధ్యక్షులుడాక్టర్ చందా మల్లయ్య మరియు ప్రధాన కార్యదర్శి పాసి కంటి రాజేంద్రప్రసాద్ వెంటనే సూరారం గ్రామానికి చేరుకుని రవీందర్ మృతదేహానికి పూలమాలను అర్పించి ప్రగాఢ సానుభూతిని, తెలిపారు వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు, జిల్లా మండలం నాయకులు హనుమకొండ జిల్లా కార్యదర్శి వేముల సమ్మయ్య హనుమకొండ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గుండేటి సతీష్ పద్మశాలి కులస్తులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ గణేశుని నిమజ్జన శోభాయాత్ర

### వేలం పాటలో లడ్డు దక్కించుకున్న ఏసీఎన్ ఛానల్ అధినేత అన్వర్ భాయ్









**జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి వద్ద పూజించబడిన లడ్డూ వేలంపాట వైభవంగా ప్రారంభమైంది. వేలం పాట మొదటిగా జిల్లా సత్యం 3000 తో ప్రారంభించగా, తరువాత కోటగిరి వంశీ 3016 విరాళం అందించారు. ఏసిఎన్ ఛానల్ అధినేత అన్వర్ భాయ్ 4001 తో వేలంపాటలో ముందంజలో నిలిచారు. వేలంపాట ఈ క్రమంలో 6101కి చేరుకుంది. చివరగా ఏసియన్ ఛానల్ అధినేత ఎండి అబ్దుల్ సత్తార్ అన్వర్ 11,111 రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. గణపతి లడ్డు వేలంలో లడ్డు దక్కించుకున్న అన్వర్ భాయ్ ఆనందం వ్యక్తం చేశారు. రాత్రి 7 గంటల తర్వాత ప్రెస్ క్లబ్ నుండి ప్రత్యేక వాహనంపై వినాయకుని అలంకరించి శోభాయాత్రగా పట్టణ ప్రధాన వీధుల గుండా నిమజ్జనం నిర్వహించే చింతకుంటకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేసి గణనాయకునికి నాయకునికి వీడ్కోలు తెలిపారు. శోభాయాత్రలో ప్రత్యేక దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు గణేశునికి ప్రత్యేక పూజలు ప్రెస్ క్లబ్ నూతన భవనంలో నిర్వహించి పాత్రికేయులు తమకు సహకరించిన దాతలకు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... ప్రముఖ రాజకీయవేత్త, కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి, పేదల పక్షపాతి, చివరి శ్వాస వరకు అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుందన్నారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఏచూరి గారు చేసిన ప్రజాపోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు, ముఖ్యంగా వామపక్ష, అభ్యుదయ శక్తులకు తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి ఐదు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరియు ఆర్థికవేత్తగా, రచయితగా, దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారని ఏచూరి లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఒక కమ్యూనిస్టు శిఖరం నేల కూలిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, చెలుపూరి రాములు, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవం

### సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవలకు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరుకు అంకురార్పణ జరిగి నేటికీ 77 సంవత్సరాలు అయింది 19 46 జూలై 4వ తేదీన జరిగిన దొడ్డి కొమురయ్య ప్రాణ త్యాగంతో కమ్యూనిస్టులు తిరుగు బాటు ప్రారంభమైంది రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముద్దు మోహిద్దీన్ ఇచ్చిన 1947 సెప్టెంబర్ 11వ తేదీ సాయుధ పోరాటం ప్రారంభమైంది. 14వ నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభల పునాదుల మీదే రైతాంగ పోరాట స్ఫూర్తి నుంచి వచ్చిన కమ్యూనిస్టు నాయకులే అంతర్జాతీయంగా పేరు ఘటించారు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సిపిఐ హసన్పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ మర్రి శ్రీనివాసు ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు కొంటెపాక రవి, గడ్డం రాజనర్సు, శ్యామ్, దళిత హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, మండల కార్యవర్గ సభ్యులు తండా ముండయ్య, మర్రి విజయ్, బొంత మల్లయ్య, ఇంజాల పోశయ్య, పిన్ రెడ్డి మోహన్ రెడ్డి, పొనగంటి అశోక్ రావు, పవన్, గంటి రాజు రెడ్డి, కర్రె రాజు, జూపాక రవీందర్, వేముల కుమారస్వామి, గడ్డం లలిత తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న రాహుల్ గాంధీ

### రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు



**జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జగిత్యాల పట్టణంలోని స్థానిక తాహసిల్ చౌరస్తా వద్ద దేశంలో మతకల్లోహాలు విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా విద్వేషపూరిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం మరియు నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి , జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా మాట్లాడుతూ....దేశంలో మత కల్లోలాలు విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ వాక్యాలు చేయడం చాలా దురదృష్టకరం, భారతదేశంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న ఇలాంటి నాయకులు విదేశాలలో భారత దేశ గౌరవాన్ని అవునత్యాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం మరియు భారతదేశంలో పుట్టి భారత జాతిని విదేశాలలో హిందూ జాతిని మరియు సిక్కులను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ని భరతమాతని అవమానించడం జరిగింది, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ లో అయితే ఏ విధంగా మత కల్లోలాలు జరిగిన విధంగా భారత దేశంలో కూడా మతకల్లోలాలు రేకెత్తించేలా ఈ కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారు,వారి మీద వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్లా సత్యనారాయణ, మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రాంరెడ్డి, ధర్మపురి, నర్సయ్య, ఆముద రాజు, దివాకర్ మరియు జిల్లా మండల పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యామపూర్ యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### అన్నదానంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 (ప్రజామంటలు):** శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపూర్ గ్రామంలో యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామివారికి 21 రకాలుగా నైవేద్యాలు సమర్పించారు. యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షులు తుపారపు జలంధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించాం మరియు అన్నదాన కార్యక్రమానికి ముందుకొచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అర్చకులు నవీన్, మరియు అన్నదాతలు, యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షులు తోపరపు జలంధర్,ఉపాధ్యక్షులు జెడి విజయ్, రేంఢ్ల మహేందర్, సభ్యులు జేడి అశోక్, చెదలు శేఖర్, మిరిదోడి నాగరాజు, చెదలు విక్రమ్, బస రాజేందర్, కాస మహేందర్, చెదలు నరేష్, బందేల రాజేందర్ , బందేల చిన్న రాజేందర్, కాస దశరథ ,కాస రఘు, నాయిని హరీష్, కాస శ్రీకాంత్, గుగ్గిల్ల ప్రశాంత్ గౌడ్, బందేల రాజు, గుగ్గిల్ల ప్రణయ్ గౌడ్, జిల్లా సురేందర్ గౌడ్, గోసం శ్రీనివాస్ , గనరపు వంశి, పల్లేమీది మహేందర్, బండేల,రవితేజ, శేఖర్,దినేష్,దేవేందర్,రాజు, ఆశిష్, శేషి , గడ్డం శేషీ,గంట అజయ్, కాత్యం మహేందర్,కార్తీక్, అగ్గు రాకేష్, సందీప్, పవన్ రెడ్డి, బందేల రూపేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా జ్యోతి నగర్ కాలనీ గణేష్ మండపంలో భక్తుల పూజలు చేస్తున్న రమేష్ దంపతులు



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com